క్లుప్తంగా

మేడేపల్లి విద్యార్థినికి బంగారు పతకం



అభినందిస్తున్న హెచ్‌ఎం, తదితరులు

ముదిగొండ: సీఎం కప్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో మండలంలోని మేడేపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని యువర్షిణి సత్తా చాటింది. పోటీల్లో జట్టు విజేతగా నిలవగా యువర్షిణి బంగారు పతకం సాధించిందని హెచ్‌ఎం బండి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు మంగళవారం మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ రూ.3 వేలు నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. అలాగే, మాజీ సర్పంచ్‌లు సామినేని రమేష్, కొత్తపల్లి నాగలక్ష్మి, అమ్మ ఆదర్శపాఠశాల చైర్‌పర్సన్ ఝాన్సీ తదితరులు ఆమెను అభినందించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మధిర: గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు పనులు చేపడుతున్న వాహనం 132 కేవీ పెద్దగోపతి–మధిర విద్యుత్ లైన్ కండక్టర్‌ను లాగడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. మధిర సబ్‌స్టేషన్‌కు వచ్చే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల్లో కొద్ది గంటలపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తర్వాత పునరుద్ధరణ పనులు చేపట్టడంతోపాటు మధిర 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయ సరఫరాను పునరుద్ధరించారు.

మంత్రి తుమ్మల పర్యటన

వేంసూరు: మండలంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. సోమిరెడ్డి, తుమ్మూరు రామిరెడ్డి, బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, ఎండీ.ఫైజుద్దీన్, నరసింహారావు ఉన్నారు.

పోషకాహారం అందించండి

సత్తుపల్లిరూరల్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలని సీడీపీఓ కనకదుర్గ అన్నారు. మండలంలోని అయ్యగారిపేట సెక్టార్ పరిధిలో మంగళవారం సమావేశం ఏర్పాటుచేశారు. ప్రీ స్కూల్ పిల్లలకు విద్యను అందించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ ప్రసాద్, సూపర్‌వైజర్ యు.మహాలక్ష్మి, టీచర్లు రహ్మతున్నీసా, స్వాతి, సర్వేశ్వరి, సుజాత, భారతి పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన

మధిర: విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్, చండీగఢ్‌తో సహా పలు రాష్ట్రాల్లో కార్మికుల పోరాటానికి సంఘీభావంగా టీఎస్ఆర్టీసీ మధిర డిపో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మధిర డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు నిరసన తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

పెనుబల్లి: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెనుబల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పరసా శ్రీలక్ష్మి(35) ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుంది. ఆ తర్వాత గమనించిన ఆమె సోదరుడు పరసా వెంకటకృష్ణ వీఎం బంజర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. వెంకటేష్ తెలిపారు.

న్యూ ఇయర్ సందడి..

నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరు సిద్ధమయ్యారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కేకులు, స్వీట్లు కొనుగోళ్లతో సందడి వాతావరణం నెలకొంది. బిర్యానీ పాయింట్లు, రెస్టారెంట్లు రద్దీగా మారాయి. మహిళలు రంగులు, ముగ్గులు కొనుగోలులో నిమగ్నమయ్యారు. పలు చర్చిలు ముస్తాబయ్యాయి. ఇదిలా ఉండగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ముందస్తుగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



కల్లూరు: ప్రార్థనలకు ముస్తాబైన ఆర్సీఎం చర్చి



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో..



కొణిజర్ల: రంగుల కొనుగోళ్లు..



తల్లాడలో..



చింతకాని: శ్రీఆదర్శ విద్యాలయంలో..



వేంసూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



వైరా: రాత్రి 12 గంటలకు ఆర్సీఎం చర్చిలో దివ్యబలిపూజ సమర్పిస్తున్న ఫాదర్ మాదాసు రాజు, హాజరైన క్రైస్తవులు



ఎర్రుపాలెంలో..

మానవ అక్రమ రవాణాపై జాగ్రత్తగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న నరసింహారావు

వైరా: మానవ అక్రమ రవాణాపై పూర్తి అవగాహన ఉండాలని, మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు అన్నారు. స్కోప్ ఆర్డి మై ఛాయస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా నానాటికి పెరిగి పోతుందని, మానవ అవయవాలతో రూ.కోట్లలో వ్యాపారం సాగుతుందన్నారు. తెలియని వ్యక్తులు ఇచ్చే వస్తువులు తీసుకోవద్దని, మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి పోలీస్ వ్యవస్థలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే 100కు లేదా 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డీ కో ఆర్డినేటర్ సుజాత, పారా లీగల్ వలంటీర్ మాధవీలత, హెచ్‌ఎం ఇమ్మానియేల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పరీక్షకు ఎంపిక

మధిర: మండలంలోని మహదేవపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఒరుగు సంధ్యారాణి మండల స్థాయిలో ప్రతిభ చాటి ఈనెల 4న ఖమ్మంలో జరగబోయే జిల్లా స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం సీహెచ్ సాధు సమాధానం తెలిపారు. ఈ మేరకు సంధ్యారాణిని మంగళవారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పోలె సుధాకర్, వినోద్‌రావు, రాములు అభినందించారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం



సత్కరిస్తున్న తోటి ఉద్యోగులు

ఎర్రుపాలెం: తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విధులు నిర్వరిస్తున్న మహిళా ఉద్యోగిని ఎల్.అన్నపూర్ణమ్మ పదవీవిరమణ చెందగా ఆమెను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీ రామచంద్రమూర్తి, సీనియర్ అసిస్టెంట్ విజయకుమారి, ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ, తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న రవిబాబు

మధిర: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు కోరారు. మంగళవారం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. మత్తుపదార్థాలు వాడడం వల్ల భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయదాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మొక్కపోచమ్మకు బోనాలు



బోనాలతో మహిళలు

తల్లాడ: మండల పరిధిలోని నరసింహారావుపేట గ్రామంలో మొక్కపోచమ్మ తల్లికి మంగళవారం వైభవంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభలు కట్టి మేళతాళాలతో మహిళలు, ప్రజలు వివిధ రకాల పిండి వంటలు, పాలు పొంగళ్లతో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అర్చకులు అనిపెద్ది సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ప్రభుత్వ స్థలాల కబ్జాపై చర్యలు

మధిర: ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, మునుగోటి వెంకటేశ్వర్లు చేసిన ప్రతిపాదనను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. మధిర మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కమిషనర్ సంపత్ కుమార్, మేనేజర్ ఉదయ్‌కుమార్, డీఈ నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే ఆందోళన



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్రాంతి నాటికి అమలు చేయకుంటే సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. సత్తుపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం స్వేచ్ఛను హరిస్తూ కాలం గడపాలని చూస్తుందని, రానున్న ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మారచర్ల భారతి, మాదినేని రమేష్, చలమాల విఠల్, జాజిరి శ్రీను, మోరంపూడి పాండు, పట్టణ కార్యదర్శి సర్వేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, తిరుపతిరావు, జాజిరి జ్యోతి, రామలింగేశ్వరరావు, కృష్ణార్జున్‌రావు, రాజబాబు, ఝాన్సీ, నాగమణి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై 'సూపర్ చెకింగ్' ప్రారంభం



జీడీబిపల్లిలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

కల్లూరురూరల్: ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సూపర్ చెకింగ్ మంగళవారం నుండి ప్రారంభమైంది. మండలంలోని 31 పంచాయతీల్లో చెకింగ్ సర్వే చేపట్టారు. సిబ్బంది నిర్వహించిన సర్వేలో పొరపాట్లు దొర్లాయా అనే విషయాన్ని తెలుసుకుంటున్నారు. అర్హులైనవారు సర్వేలో నమోదు కాకపోయినా వారి వివరాలను మళ్లీ నమోదు చేసి పొందుపరుస్తున్నారు. అదే విధంగా ఈ సర్వేలో అనర్హులు ఎవరైనా నమోదైనట్టయితే వారిని తొలగించేందుకు అధికారులు సమాయత్తమయ్యారు.

ధనుర్మాస పూజలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేజర్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ ప్రవచనకర్త శ్రీ మాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య ఆధ్వర్యంలో ధనుర్మాస పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆచార్య పాశురాన్ని విశేషంగా నిర్వహించి, అష్టోత్తర పూజలు, కోలాట భజనలు నిర్వహించారు. ధనుర్మాస ప్రవచనాలు అందిస్తున్న రామకృష్ణమాచార్య స్వామిని సత్కరించారు.

గీతా మందిరంలో..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీగీతా జ్ఞాన మందిరంలోగల శ్రీపార్థసారథిస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఆచార్య పాశురం సందర్భంగా అర్చకులు చైతన్య స్వామిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు రాజేశ్వరరావు, కృష్ణ, చక్రధర్, ఏపూరి పురుషోత్తం, శంకరం, బాలాజీ, భాస్కర్, నరేష్, సుబ్బారావు, శ్రీను, కోటేశ్వరి, సత్యావతి, పుష్పావతి, లక్ష్మి ఉన్నారు.

కావిళ్లతో..

మధిర: మండలంలోని దెందులూరు గ్రామంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధిర పట్టణానికి చెందిన సంపత్ గురుస్వామి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య స్వామికి అభిషేక కావిళ్లతో పట్టణంలో నగర సంచారం చేశారు. కావిడి మోస్తూ, పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ

కారేపల్లి: సింగరేణి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కారేపల్లిలోని శివాలయం ఫంక్షన్ హాల్‌లో ప్రెస్‌క్లబ్ సమావేశమయ్యింది. ఈ సందర్భంగా.. సింగరేణి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా భీమవరపు శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కమిటీ సభ్యులుగా ప్రధాన కార్యదర్శి బాదావత్ రామునాయక్, కోశాధికారిగా పాలిక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కొత్తూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా బాణోతు బాలునాయక్, గౌరవ అధ్యక్షుడిగా కొండపల్లి వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఏపూరి లక్ష్మీనారాయణ, అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావు, దమ్మాలపాటి కృష్ణ, ముక్కా వెంకటేశ్వర్లు, చిన్ని ప్రవీణ్, జంగా నరేష్, కెతిమాల సురేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరణ



సత్తుపల్లిరూరల్: రిటైర్డ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్లు..



సత్తుపల్లిటౌన్: వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో..



ఎర్రుపాలెంలో..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను సత్తుపల్లి ఎస్టీఓ సునీల్ ఆవిష్కరించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, ఉద్యోగులు రవిచంద్ర, లక్ష్మణ్, ప్రసాద్, లక్ష్మయ్య, మాధవరెడ్డి, సాంబశివరావు, సుబ్బారావు, ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి, కమలకుమారి, బాబు ఉన్నారు.

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని విరాట్‌నగర్‌లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మోగదంపురం రామకృష్ణమాచారి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కోడూరి మోహనాచారి, మోగదంపురం ఏడుకొండలు, రుద్రాక్షల అప్పాచారి, బాణాల మల్లాచారి, ఓలేటి శ్రీహరి, రవికుమారాచార్యులు, చంద్రగిరి ప్రసాద్, ఆర్.శ్రీహరి, రమేష్, పూర్ణచందర్‌రావు ఉన్నారు.

వేంసూరు: టీఎస్‌యూటీఎఫ్ వేంసూరు మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను ఎంఈఓ సీహెచ్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. చిలుకూరి సుధాకర్‌రెడ్డి, కోలేటి నిర్మల కుమారి, బి.ఈశ్వరచారి, శ్రీనివాసరెడ్డి, కిషోరి, హసీనా బేగం, సత్యవాణి, మారేశ్వరరావు, రమేష్, రాధాకృష్ణ, సలీం, నాగ శ్రీనివాసరావు, జమీల బేగం, విజయదుర్గ, గౌతమి పాల్గొన్నారు.

చింతకాని: స్థానిక తహసీల్‌లో పీఆర్టీయూ క్యాలెండర్లను తహసీల్దార్ కూరపాటి అనంతరాజు ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ వీరభద్రనాయక్, ఆర్ఐ జయకృష్ణ, సర్వేయర్ నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పుట్లూరి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్‌భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సీతారామిరెడ్డి, కృష్ణారావు, అలీ, సురేష్‌కుమార్, దుర్గారావు ఉన్నారు.

ఎర్రుపాలెం: మండల వనరుల కేంద్రంలో యూటీఎఫ్ కేలండర్లు, డైరీలను ఎంఈఓ మురళీమోహన్‌రావు, సంఘం మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు, నంద్రు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు, నాయకులు నీలం సైదారావు, రావిరాల భరత్, శ్రీనివాస్‌రావు, పుల్లారావు, ఖాజా మొహిద్దీన్, మురళి, నాగమణి, రాజేశ్వరి, నాగమల్లేశ్వరి, సందీప్, సుధాకర్, శిరీష, సుబ్బరామరాజు, రాంబాబు, సత్యనారాయణ, రవికుమార్ ఉన్నారు.



వేంసూరులో..



చింతకానిలో..